# బలగం BALAGAM TV

BALAGAM TV DIGITAL NEWS PAPER | balagamtv100@gmail.com

హైదరాబాద్ మంగళవారం 06 జనవరి 2026 | www.balagamtv.com | పేజీలు 4




## మేడారం జాతరకు సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం..

- పోస్టర్ ఆవిష్కరణ..

బలగం టీవీ, హైదరాబాద్

ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్న అతిపెద్ద ఆదివాసీ గిరిజన ఆధ్యాత్మిక వేడుక, మేడారం శ్రీ సమ్మక్క ఉ సారలమ్మ మహాజాతరలో పాల్గొనాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించారు. మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మేడారం ఆలయ పూజారులతో కలిసి అసెంబ్లీ ఛాంబర్‌లో ముఖ్యమంత్రి ని కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

# జీఎస్టీ పేరుతో కేంద్రం లూటీ

- కేంద్రానికి వెళ్తున్న సొమ్ముకు, అక్కడి నుంచి తిరిగి రాష్ట్రానికి వస్తున్న సొమ్ముకు మధ్య భారీ ఆర్థిక అంతరం
- ఇదీ జీఎస్టీ అసలు స్వరూపం
- 'తెలంగాణ వస్తు సేవల పన్ను చట్టం-2017 సవరణ బిల్లు'పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- చట్ట సవరణ బిల్లును ప్రతిపాదించిన మంత్రి జూపలి.. ఆమోదం
- కాంగ్రెస్-బీజేపీ, ఎంఐఎం-బీజేపీ సభ్యుల మధ్య వాగ్వాదం



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

వస్తు సేవల బిల్లు (జీఎస్టీ) రూపంలో ప్రతి ఏటా తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్తున్న సొమ్ముకు, అక్కడి నుంచి తిరిగి రాష్ట్రానికి వస్తున్న సొమ్ముకు మధ్య భారీ ఆర్థిక అంతరం ఉన్నదని శాసనసభలో పలు పార్టీలకు చెందిన సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ పేరుతో కేంద్రం.. రాష్ట్రాలను లూటీ చేస్తున్నదని వారు ఆక్షేపించారు. రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే విధంగా మోడీ సర్కార్ కుయుక్తులు పన్నుతోందని విమర్శించారు. అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ కొనసాగుతున్న క్రమంలో ఎంఐఎం-బీజేపీ, కాంగ్రెస్-బీజేపీ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం కొనసాగింది. ఒకానొక దశలో బీజేపీ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. కాంగ్రెస్, ఎంఐఎం సభ్యులు ఎదురుదాడికి దిగటంతో వారు వెనక్కి తగ్గక తప్పలేదు. సోమవారం శాసనసభలో 'తెలంగాణ వస్తు సేవల పన్ను చట్టం-2017 సవరణ బిల్లు'ను మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రతిపాదించారు. దీనిపై ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ పక్ష నేత ఏలేటి మహేశ్వరరెడ్డి, ఆ పార్టీ సభ్యుడు పాయల్ శంకర్, కాంగ్రెస్ సభ్యులు మదన్‌మోహన్, సూర్యనారాయణ, దానం నాగేందర్ మాట్లాడారు. ఏలేటి మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలతో సంప్రదించిన తర్వాతే కేంద్రం...జీఎస్టీని తీసుకొచ్చిందని అన్నారు. ఆ కౌన్సిల్‌లో కూడా అన్ని రాష్ట్రాల ఆర్థికశాఖ మంత్రులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ వాస్తవాలను పక్కనబెట్టి కేంద్రంపై, ప్రధాని మోడీపై విమర్శలు చేయటం తగదని హితవు పలికారు. పాల్వాయి హరీశ్ మాట్లాడుతూ జీఎస్టీ విషయంలో కేంద్రం అన్ని రాష్ట్రాలకు సమన్యాయం చేస్తోందని అన్నారు. రాష్ట్రాలకు ఇచ్చే వాటాను 38 శాతం నుంచి 42 శాతా నికి పెంచిందని గుర్తుచేశారు. ఈ దశలో దానం నాగేందర్ జోక్యం చేసుకుని కేంద్రానికి వకాల్తా పుచ్చుకుని మాట్లాడటం సరికాదని అన్నారు. సభ నియ మావళిని తెలుసుకుని మాట్లాడాలంటూ బీజేపీ సభ్యులనుద్దేశించి చెప్పారు.

ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ మాట్లాడుతూ జీఎస్టీని ప్రవేశపెట్టిన నాటి నుంచి ఇప్పటిదాకా తెలంగాణ నుంచి కేంద్రానికి వెళ్లిన పన్నులెన్ని? అక్కడి నుంచి ఇక్కడకు వచ్చిందెంతో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి అంశంలోనూ దక్షిణాది రాష్ట్రాలపై కక్ష కడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా నియంత్రణ పాటించాలంటూ 30 ఏండ్ల క్రితం కేంద్రం ఆదేశాలిస్తే, వాటిని దక్షిణాది రాష్ట్రాలు తూ.చా తప్పకుండా పాటించాయని గుర్తు చేశారు. అదే ఇప్పుడు ఆ రాష్ట్రాలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు, నిధులంటూ కేంద్రం చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఆ క్రమంలో జనాభా నియంత్రణను పాటించిన దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తెలంగాణ తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. ఒకేదేశం-ఒకే పన్ను అంటూ ఊదరగొడుతున్న కేంద్రం... వివిధ రాష్ట్రాల్లోని వైవిధ్యాలను ఎందుకు పరిగణనలోకి తీసుకోవటం లేదంటూ ప్రశ్నించారు. జీఎస్టీ వల్ల పెట్రోల్, డీజిల్‌పై వేసే పన్నులు, సెస్‌లన్నీ కేంద్రం ఖాతాలోకే పోతున్నాయని చెప్పారు. దేశంలోని ఒక బడా కార్పొరేట్ కంపెనీ ప్రయోజనాల కోసం మోడీ సర్కార్ పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలిపి పంపిణీ చేస్తోందని, దీంతో బైకుల ఇంజిన్లు పాడైపోతున్నాయని వివరించారు

సభ్యుల ప్రశ్నలకు మంత్రి జూపల్లి వివరణ ఇస్తూ... జీఎస్టీ అమల్లోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు తెలంగాణ నుంచి కేంద్రానికి రూ.2.02 లక్షల కోట్లు వెళ్లాయని తెలిపారు. అక్కడి నుంచి మనకొచ్చింది రూ.55 వేల కోట్లేనని వివరించారు. పక్కనున్న కర్నాటక నుంచి రూ.9.08 లక్షల కోట్లు కేంద్రానికి వెళితే, ఆ రాష్ట్రానికి కేంద్రం నుంచి వచ్చింది మాత్రం రూ.1.56 కోట్లేనని తెలిపారు. బీజేపీయేతర రాష్ట్రాల పట్ల కేంద్రం ఈ విధంగా వివక్షను చూపుతోందని విమర్శించారు. అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జీఎస్టీ చట్ట సవరణ బిల్లును సభ ఆమోదిస్తున్నట్టు ప్రకటించారు.

# భారీ సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్ ఛేదించిన ఢిల్లీ పోలీసులు

- రూ.180 కోట్ల సైబర్ మోసాలు
- ఇద్దరు కీలక నిందితుల అరెస్ట్



బలగం టీవి, న్యూఢిల్లీ బ్యూరో

సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్న ఢిల్లీ పోలీసులు భారీ సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. 'ఆపరేషన్ సై హాక్ పేరుతో నిర్వహించిన ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో నకిలీ కంపెనీలు, మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా అక్రమ సొమ్మును చలామణి చేస్తున్న ఇద్దరు కీలక నిందితులను ఢిల్లీ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముఠాకు సంబం ధించిన 176 సైబర్ మోసాలు, వాటి విలువ సుమారు రూ.180 కోట్లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

వ్యవస్థీకృత సైబర్ నేరాలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో 'ఆపరేషన్ ప్రారంభించినట్లు ఢిల్లీ డీసీపీ దేవేష్ కుమార్ మహ్లా తెలిపారు. సైబర్ మోసాల ద్వారా వచ్చిన అక్రమ సొమ్ము సేకరణ, బదిలీ, దాచిపెట్టే ప్రక్రియలను అరికట్టడమే ఈ ఆపరేషన్ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.

ఆపరేషన్ సందర్భంగా ఢిల్లీలో పలు అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు పోలీసుల దృష్టికి వచ్చాయి. లోతైన విచారణలో ఒక ప్రైవేట్ బ్యాంక్ ఖాతాలోకి సైబర్ మోసాల సొమ్ము నిరంతరం జమ అవుతున్నట్లు గుర్తించారు. ఒక ప్రైవేట్ కంపెనీ పేరుతో తెరిచిన ఈ ఖాతాను మ్యూల్ అకౌంట్గా వినియోగిస్తున్నట్లు తేలింది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు మనీ లాండరింగ్ కోసం ఏకంగా 20 నకిలీ కంపెనీలను ఏర్పాటు చేసి, అనుమానం రాకుండా పలు దశల్లో నిధులను మళ్లించినట్లు గుర్తించారు.

**దేశవ్యాప్తంగా 176 కేసులతో సంబంధం**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన సైబర్ మోసాల సొమ్మును ఈ షెల్ కంపెనీల ద్వారా బదిలీ చేస్తూ అసలు మూలాలు, లబ్ధిదారుల వివరాలు బయటపడకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్‌సీఆర్‌పీ (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్) డేటా విశ్లేషణలో ఈ ఖాతాలకు 176 సైబర్ మోసాల కేసులతో సంబంధం ఉందని, వాటి మొత్తం విలువ రూ.180 కోట్లకు పైగాగా అంచనా వేసినట్లు వెల్లడించారు.

**ఇద్దరు నిందితుల అరెస్ట్**

ఈ సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌లో ముందువారిని పెట్టి ఖాతాలు తెరిపించి, తెరవెనుక అసలు సూత్రధారులు కార్యకలాపాలు సాగించేవారని డీసీపీ తెలిపారు. దర్యాప్తుకు సహకరించకపోవడంతో పాటు సాక్ష్యలను తారుమారు చేసేందుకు ప్రయత్నించిన సుశీల్ చావ్లా, రాజేష్ కుమార్ అనే ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. వారి వద్ద నుంచి మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాంక్ ఖాతా వివరాలను దేశవ్యాప్తంగా నమోదైన ఇతర కేసులతో సరిపోల్చేందుకు లిలిఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (I4C)లిలికు పంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ముఠాలోని ఇతర నిందితుల కోసం గాలింపు కొనసాగుతోందని వెల్లడించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదనంగా 490 వెంటిలేటర్లు

- మంత్రి దామోదర్ రాజనర్సింహ



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

ప్రభుత్వ హాస్పిటళ్లలో అదనంగా 490 వెంటిలేటర్లు, మరో 9 ఎంఆర్ఐ యంత్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ దవాఖాన్లలో వెంటిలేటర్ల పరిస్థితిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ హాస్పిటళ్లలో సుమారు 1,790 వెంటిలేటర్ బెడ్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్య సేవలు మెరుగుపడటంతో చికిత్స కోసం వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. దీనివల్ల ఐసీయూ, వెంటిలేటర్ బెడ్ల అవసరం అధికమైందని పేర్కొన్నారు. పెరిగిన అవసరాలకు అనుగుణంగా మరో 490 వెంటిలేటర్లను కొనుగోలు చేస్తున్నామని, వీటిని గాంధీ, ఉస్మానియా, ఎంజీఎం వంటి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్‌తో పాటు జిల్లా ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే నిమ్స్‌కు పాసిటీకి మించి పేషెంట్లు వస్తున్నారని, చివరి నిమిషంలో ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల నుంచి వెంటిలేటర్‌పై నిమ్స్‌కు వచ్చే రోగుల సంఖ్య ఎక్కువగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో నిమ్స్‌లో అదనంగా మరో 125 వెంటిలేటర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.నిమ్స్‌లో వైద్య, సిబ్బంది కొరతను తీర్చేందుకు సుమారు 850 కొత్త పోస్టులను భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రస్తుతం గాంధీ, ఉస్మానియా, ఆదిలాబాద్ రిమ్స్, ఎంజీఎంలో మాత్రమే ఎంఆర్ఐ యంత్రాలు ఉన్నాయని, మరో 9 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎంఆర్ఐ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వెల్లడించారు.

అంబులెన్స్ సేవలపై మాట్లాడుతూ, గతేడాది కొత్తగా 213 అంబులెన్స్‌లను అందుబాటులోకి తీసుకురావడంతో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సమయం 18 నిమిషాల నుంచి 13 నిమిషాలకు తగ్గిందన్నారు. ఈ ఏడాది మరో 79 అంబులెన్స్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ఇవి అందుబాటులోకి వస్తే రెస్పాన్స్ టైమ్‌ను 10 నిమిషాలకు తగ్గించనున్నట్లు తెలిపారు.

డయాలసిస్ సేవలపై స్పందిస్తూ, గత రెండేళ్లలో కొత్తగా 16 డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామని, ఇప్పటికే ఉన్న కేంద్రాల్లో వందకుపైగా డయాలసిస్ మిషన్లను అదనంగా అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా 20 నిమిషాల ప్రయాణంలోనే డయాలసిస్ సెంటర్ ఉండేలా, ప్రతి 25 కిలోమీటర్లకు ఒక కేంద్రం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. డయాలసిస్ పేషెంట్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

అలాగే క్యూర్ ఏరియాలోని బస్తీ దవాఖాన్లను బలోపేతం చేస్తున్నామని, ఇప్పటివరకు పీహెచ్‌సీల ద్వారా సరఫరా చేస్తున్న మందులను ఇకపై సెంట్రల్ మెడిసినల్ స్టోర్స్ నుంచి నేరుగా బస్తీ దవాఖాన్లకు పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ నిర్ణయంతో బస్తీ దవాఖాన్లలో మందుల కొరతకు పూర్తిస్థాయిలో చెక్ పడుతుందని అన్నారు.

## 10 నుంచి సంక్రాంతి సెలవులు

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈనెల పదో తేదీ నుంచి సంక్రాంతి పండుగ సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈ నవీన్ నికోలస్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 10 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులుంటాయని తెలిపారు. ఈనెల 17న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు అంటే ఐదు రోజులపాటు సంక్రాంతి సెలవులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈనెల 14న భోగి, 15న మకర సంక్రాంతి, 16న కనుమ పండుగ ఉన్నది. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థుల్లో ఆందోళన వ్యక్తమైంది. అకడమిక్ క్యాలెండర్‌లో ఉన్నట్టుగా కాకుండా సంక్రాంతి సెలవులను మార్చాలంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తులు వచ్చాయి. ఈనెల 16న కనుమ పండుగ ఉన్నందున అదే రోజు వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులను ప్రకటించడం గమనార్హం. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీలకు ఈనెల 11 నుంచి 18 వరకు ఎనిమిది రోజులపాటు సంక్రాంతి సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 19న జూనియర్ కాలేజీలు పునఃప్రారంభమవుతాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో పభుత్వానికి షాక్

బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తెలంగాణప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మాజీ మంత్రి హరీశ్‌రావు, రాధాకిషన్‌రావులకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునే అవకాశం లేదని జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన విషయాన్ని ధర్మాసనం గుర్తుచేసింది. హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు చట్టబద్ధమైనవని పేర్కొంటూ, వాటిలో జోక్యం చేసుకోలేమని తేల్చిచెప్పింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హరీశ్‌రావు, రాధాకిషన్‌రావు తన ఫోన్‌ను అక్రమంగా ట్యాపింగ్ చేశారంటూ సిద్ధిపేటకు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ 2024లో పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ హరీశ్‌రావు 2024 డిసెంబర్ 4న హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హైకోర్టు ధర్మాసనం గత ఏడాది మార్చి 20న ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ చక్రధర్ గౌడ్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, జస్టిస్ బేలా ఎం.త్రివేది నేతృత్వంలోని ధర్మాసనం ఆ పిటిషన్‌ను కూడా కొట్టివేసింది. అనంతరం చక్రధర్ గౌడ్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన ఎఫ్ఐఆర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 18న మరోసారి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే తాజా విచారణలో సర్వోన్నత న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను కొట్టివేయడంతో, ఈ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## జమ్మూ కశ్మీర్ మొత్తం భారత్‌తో ఏకీకృతం కావాలి

- బ్రిటన్ ఎంపీ బాబ్ బ్లాక్‌మన్



బలగం టీవి, జైపూర్

జమ్మూ కశ్మీర్ విషయంలో భారత్ వైఖరికి తాను ఎప్పటినుంచో మద్దతుగా ఉన్నానని బ్రిటన్ పార్లమెంట్ సభ్యుడు బాబ్ బ్లాక్‌మన్ స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్ మొత్తం భారత్‌తో ఏకీకృతం కావాలని, ఆర్టికల్ 370 రద్దుపై తన డిమాండ్ 2019లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సంబంధించినది కాదని, మూడున్నర దశాబ్దాల కిందటినుంచే కొనసాగుతోందని చెప్పారు. జైపూర్‌లోని కాన్స్టిట్యూషనల్ క్లబ్‌లో నిర్వహించిన హైటీ కార్యక్రమంలో బ్లాక్‌మన్ మాట్లాడారు. 1990ల ప్రారంభంలో, ముఖ్యంగా కశ్మీర్ లోయ నుంచి కశ్మీరీ పండితుల నిర్వాసనం జరిగిన నేపథ్యంలో తన అభిప్రాయాలు మరింత బలపడ్డాయని తెలిపారు.

"ప్రధాని మోదీ ఆర్టికల్ 370ను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అమలు చేసినప్పుడు మాత్రమే నేను ఈ అంశాన్ని ప్రస్తావించలేదు. 1992లోనే, కశ్మీరీ పండితులు తమ స్వస్థలాల నుంచి మత కారణాల వల్ల తరిమివేయబడినప్పుడు నేను ఈ డిమాండ్ చేశాను" అని బ్లాక్‌మన్ పేర్కొన్నారు. ఆ సమయంలో యూకేలో జరిగిన ఉద్యమాలను గుర్తు చేస్తూ, కశ్మీరీ పండితులు ఎదుర్కొన్న అన్యాయాన్ని ప్రపంచ దృష్టికి తీసుకెళ్లేందుకు భారీ సమావేశాలు నిర్వహించామని చెప్పారు. తమ మతం, నేపథ్యం కారణంగా ప్రజలను వారి పూర్వీకుల భూముల నుంచి వెళ్లగొట్టడం తీవ్ర అన్యాయమని అప్పుడే గట్టిగా చెప్పామని తెలిపారు.

జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని ఎప్పటికప్పుడు ఖండిస్తున్నానని, అలాగే ఆ ప్రాంతంలోని కొంత భాగాన్ని పాకిస్థాన్ అక్రమంగా ఆక్రమించడాన్ని కూడా తాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని బ్లాక్‌మన్ చెప్పారు. "ఆది నుంచే జమ్మూ కశ్మీర్ అనే అప్పటి రాజ్య ప్రాంతం మొత్తం భారత్ ఆధీనంలోకి రావాలి అని నేను స్పష్టం చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. ఇదే తరహాలో గత ఏడాది జూలైలో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని కూడా బ్లాక్‌మన్ తీవ్రంగా ఖండించారు. ఆ దాడిలో 26 మంది మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు యూకే ప్రభుత్వం గట్టి మద్దతు ఇవ్వాలని కోరారు. భారతదేశం చేపట్టిన ప్రతిఉగ్ర చర్యలు, ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, పర్యాటకులపై జరిగిన దాడిని 'అమానుష చర్య'గా అభివర్ణించారు.

భారత్ పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ స్వాగతార్హమేనని, అయితే పరిస్థితి ఇంకా సున్నితంగానే ఉందని హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ గ్లోబల్ అవుట్‌రీచ్ కార్యక్రమంలో పాకిస్థాన్‌ను 'విఫల రాష్ట్రం'గా అభివర్ణించిన బ్లాక్‌మన్, అక్కడ ప్రజాస్వామ్య సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయా, లేక సైన్యాధిపతులే అన్న సందేహం ఉందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అంతర్జాతీయ సమాజం మొత్తం భారత్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందని బాబ్ బ్లాక్‌మన్ పిలుపునిచ్చారు.

## పోలవరం-నల్లమలసాగర్ వివాదంపై
# సుప్రీంకోర్టు కీలక సూచనలు



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

పోలవరం నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టు వివాదంపై సుప్రీంకోర్టు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలకు కీలక సూచనలు చేసింది. ఈ వివాదాన్ని మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునే ప్రయత్నం చేయాలని సూచించింది. పోలవరంఉనల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో మధ్యంతర ఉపశమనం కల్పించాలని కోర్టును కోరారు. పిటిషన్ దాఖలు చేసిన తర్వాత కేంద్ర ప్రభుత్వం ఒక కమిటీని నియమించిందని ఆయన తెలిపారు. అయితే కమిటీని అన్ని అంశాలపై నివేదిక ఇవ్వనీయవద్దని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. ఈ కేసును మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని ప్రశ్నించారు. తదుపరి విచారణను ఈ నెల 12వ తేదీకి వాయిదా వేశారు. ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి వాదనలు వినిపిస్తూ, ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం నుంచి అన్ని అనుమతులు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం గోదావరి, కృష్ణ నదులపై అక్రమంగా ప్రాజెక్టులు నిర్మిస్తోందని ఆరోపించారు.

అభిషేక్ మను సింఘ్వీ స్పందిస్తూ, ఏపీ ప్రభుత్వం ఏకపక్షంగా పోలవరం నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తోందని ఆరోపించారు. నీటి కేటాయింపులను మించి వినియోగించుకునే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వినియోగించేందుకు ప్రయత్నిస్తోందని, వరద జలాల పేరుతో అదనంగా మరో 200 టీఎంసీల నీటిని తరలించేందుకు యత్నిస్తోందని వాదించారు. పొరుగు రాష్ట్రాల సమ్మతి తీసుకోకుండా, ఎలాంటి అనుమతులు లేకుండానే పనులు చేపడుతోందని కోర్టుకు వివరించారు. జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశాలను కూడా ఏపీ ప్రభుత్వం ఉల్లంఘించిందని పేర్కొంటూ తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు.

## పోలవరం-నల్లమలసాగర్‌ను వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టును అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ దీనికి సంబంధించినది కాదని అన్నారు. పోలవరం నల్లమలసాగర్ ప్రాజెక్టు ఇంటర్‌స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశామని తెలిపారు. తెలంగాణ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని, సుప్రీంకోర్టులో వాదనలు బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించినట్లు వెల్లడించారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరనున్నట్లు, తదుపరి విచారణకు తాను స్వయంగా హాజరవుతానని మంత్రి తెలిపారు.

## శాసనమండలిలో కవిత కన్నీరు



బలగం టీవి, హైదరాబాద్ బ్యూరో

శాసనమండలిలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన ప్రసంగం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అయిన కవిత శాసనమండలి వేదికగా తన సొంత పార్టీపైనే తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రసంగం మధ్యలో భావోద్వేగానికి లోనై ఆమె కంటతడి పెట్టడం గమనార్హం. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్, ప్రొఫెసర్ జయశంకర్ గారల స్ఫూర్తితో రాజకీ యాల్లోకి వచ్చాను. రాష్ట్రం ఏర్పడిన తొలి రోజునుంచే నాపై అనేక ఆంక్షలు విధించారు. పార్టీలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించినందుకే నాపై కక్ష కట్టారు. గత పదేళ్లగా అనేక కట్టుబాట్లు, ఇబ్బందులు ఎదుర్కొన్నాను. సొంత పార్టీలోనే ప్రజాస్వామ్యం లేకపోతే, రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడతారు?" అంటూ ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాలకు బీఆర్ఎస్ పార్టీ తూట్లు పొడిచిందని కవిత మండిపడ్డారు. రైతుల ఆశలైన బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించకపోవడం దారుణమని వ్యాఖ్యానించారు. "బీఆర్ఎస్‌లో క్రమశిక్షణ కమిటీ అనేది ఒక పెద్ద జోక్. కనీసం షోకాజ్ నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు" అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎనిమిదేళ్లుగా ప్రజల కోసం చేస్తున్న తన ప్రయత్నాలను పార్టీ అడ్డుకుందని, తనకు అండగా నిలవాల్సిన పార్టీ పత్రికలు, ఛానెళ్లు కూడా ముఖం చాటేశాయని వాపోయారు. తనపై వస్తున్న విమర్శలకు సమాధానంగా భావోద్వే గపూరితంగా శపథం చేస్తూ, "యాదగిరి లక్ష్మనరసింహ స్వామిపై, నా ఇద్దరు కొడుకులపై ప్రమాణం చేసి చెబుతున్నాను. ఇది ఆస్తుల పంచాయితీ కాదు.. నా ఆత్మగౌరవ పంచాయితీ. నేను నిజం, నైతికత పక్షన నిలబడ్డాను" అని స్పష్టం చేశారు. తాను ఎదుర్కొన్న వేధింపుల కారణంగానే గత ఏడాది ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసినట్లు వెల్లడించిన కవిత, తన రాజీనామాను వెంటనే ఆమోదించాలని మండలి ఛైర్మన్‌ను కోరారు.

## త్యాగాల కుటుంబంపై కేటీఆర్ మాట్లాడుతుంటే సిగ్గేస్తోంది

- కాంగ్రెస్ ఎమ్మెల్యే, విప్ బీర్ల ఐలయ్య

త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబంపై కేటీఆర్ మాట్లాడుతుంటే సిగ్గేస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే, విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీని ఉరి తీయాలని కేటీఆర్ బలుపుతో మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో చర్చకు రాకుండా పారిపోయారన్నారు. కేసీఆర్ పని అయిపోయిందని, అధ్యక్ష పదవి కోసం హరీశ్‌రావు, కేటీఆర్ పోటీ పడుతున్నారని అన్నారు. సోనియమ్మ దయతో మీ నాన్న ముఖ్యమంత్రి, నువ్వు మంత్రి అయ్యావని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. కవిత పార్టీపై, మీపై చేసిన వ్యాఖ్యలకు ముందు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, రాహుల్ గాంధీ కుటుంబంపై మరోసారి మాట్లాడితే ప్రజలు మిమ్మల్ని రాళ్ళతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డిపై ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

అబద్ధాల పునాదులపై ఏర్పడిన ఈ ప్రభుత్వం, గత రెండేండ్లుగా అబద్ధాలతోనే పాలన సాగిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, ఆయన ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తీవ్రస్థాయిలో విమర్శించారు. సోమవారం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ఆన్ రికార్డులోనూ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోసం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ప్రజల విశ్వాసం కోల్పోయారని, అందుకే ప్రతి విషయానికి దేవుడిపై ఒట్లు వేస్తున్నారని ఎద్దేవా చేశారు. భారతదేశ చరిత్రలోనే ఇలా దేవుడిపై ఒట్లు వేసిన చరిత్ర రేవంత్ రెడ్డిదేనని అన్నారు. సభలో సీఎం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అంతా అబద్ధాలమయమని కొట్టిపారేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును తానే ఆపివేయించానని రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని, ఇది పచ్చి అబద్ధమని వివేకానంద అన్నారు. ఏపీ ప్రభుత్వం ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిందని, ఇప్పుడు సీఎం తల ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. కృష్ణా జలాల తాత్కాలిక ఒప్పందాన్ని శాశ్వత ఒప్పందం అన్నట్టుగా రేవంత్ సభను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని, మినిట్స్ రికార్డును వక్రీకరించారని విమర్శించారు. సభలో సీఎం వ్యవహరించిన తీరు, మాట్లాడిన భాషపై తమ పార్టీ ప్రివిలేజ్ మోషన్ ఇవ్వాలని నిర్ణయించిందని, ఇప్పటికే సెక్రటరీకి అందించామని తెలిపారు. స్పీకర్ దీనిని ఆమోదించాలని ఆయన కోరారు. సభలో రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడారని, ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. శాసనసభను రేవంత్ రెడ్డి కౌరవ సభలా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం టైమ్ పాస్ చేయడానికే జీరో అవర్‌ను నాలుగు గంటల పాటు సాగదీశారని విమర్శించారు. రేవంత్ రెడ్డి తన మోసపూరిత, చిల్లర మాటలను మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలు హర్షించరని హెచ్చరించారు. అబద్ధాలు చెప్పినందుకు రేవంత్ రెడ్డి బేషరతుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఉద్యోగుల పొట్ట కొడుతున్నారు..

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యోగులు సుఖపడతారనుకుంటే, ఉమ్మడి రాష్ట్రంలో కంటే ఎక్కువ కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వేల కోట్ల రూపాయల్లో పేరుకుపోయాయన్నారు. ప్రభుత్వం తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో ఇప్పటికే 40 మంది రిటైర్డ్ ఉద్యోగులు మరణించారని, అయినా ప్రభుత్వానికి వారిపై కనీసం కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత పాలకులు పెట్టిన బకాయిలంటూ సాకులు చెబుతూ ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. కేవలం కోర్టును ఆశ్రయించిన వారికి, అందులోనూ కొందరికి మాత్రమే బకాయిలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం కావడానికి గతంలో పదేండ్లు పాలించిన బీఆర్ఎస్, ఇప్పుడు రెండేండ్లుగా పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీలే కారణమని చెప్పారు. ఉద్యోగులతో పెట్టుకుంటే మీ భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించకపోతే వారి పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని, ప్రత్యేక ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని స్పష్టం చేశారు.

# ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి..



- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.
- నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష.

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల, నీటి మట్టాలు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్ లలో ప్రస్తుత నీటి మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీ ఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎం సీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుంచి నీటిని పక్కా ప్రణాళిక ప్రకారం విడుదల చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌కు తోట ఆగన్న పరామర్శ..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ద్విచక్ర వాహనం అదుపుతప్పి కిందపడడంతో తీవ్రంగా గాయపడిన వీర్నపల్లి మండలం బంజేరు గ్రామ సర్పంచ్ బట్టు కృష్ణను బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్న ఆదివారం పరామర్శించారు. ఐదు రోజుల క్రితం జరిగిన ఈ ప్రమాదంలో కృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న తోట ఆగన్న ఆదివారం సర్పంచ్ నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి ధైర్యం చెబుతూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షంచారు. ఈ పరామర్శలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు సామల దేవరాజు, సర్పంచులు రవి, రమేష్, ఉప సర్పంచుల ఫోరం మండల ఉపాధ్యక్షులు మూడవత్ ప్రకాష్, మాజీ జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండి చాంద్ పాషా, బీఆర్ఎస్ నాయకులు జవహర్లాల్, రఫీ, సుదర్శన్, సంతోష్, లక్పతి, విష్ణు, శ్రీశైలం, తిరుపతి, వెంకటేష్, వినోద్, రాములు, రాజేష్, భరత్ మరియు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పుడు జాగృతి జనం బాట చేపట్టడం సిగ్గు చేటు

- సిరిసిల్ల పట్టణ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ జాగృతి బాధితుల ఐక్యవేదిక

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**




ఈ సందర్భంగా వారు మాట్లాడతూ.. తెలంగాణ జాగృతి దాదాపుగా 20 సంవత్సరాల క్రితం పిరియడ్ మందితో మొదలై, తెలంగాణ ఉద్యమంలో మమేకమై పోరాడినటువంటి సంస్థలో, ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీల సహకారంతో జాగృతి అంచలంచెలు ఎదిగిన విషయం వాస్తవం. అప్పటి బడుగు బలహీనవర్గాల కార్యకర్తల కృషితో కల్వకుంట్ల కవిత అధికారం వచ్చిన తర్వాత అందలమెక్కి, అధికార గర్వంతో కార్యకర్తల భుజాలను తొక్కి విలాసవంతమైన జీవితం అనుభవించి, తన గురించి పని చేసిన కార్యకర్తలను మరిచి, అప్పుడు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించకుండా ఈ రోజు తమ ఉనికి చాటుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా జాగృతి జనం బాట అనే కార్యక్రమంతో రావడం సిగ్గుచేటు. జాగృతి జనం పాట కార్యక్రమంలో భాగంగా రేపు సిరిసిల్ల జిల్లా పర్యటన కి వచ్చే సందర్భంలో ఎక్కడ కూడా ఆదరణ లభించకపోవడంతో డబ్బులు పంచి, జనాలను మభ్యపెట్టి కొంతమందిని కూడా పెట్టి ఉనికి చాటుకోవడం కోసం మాత్రమే ఈ పర్యటన. పర్యటనకు ముందు సాహితీవేత్తలను, కళాకారులను, బడుగు బలహీన వర్గాలను, మేధావులతో సమావేశాలు పెడతా అని చెప్పి కనీసం వీరిలో ఎవరిని కలవడం లేదు. ఎందుకంటే వీరెవరు కూడా కవితతో కలవడానికి ఇష్టం లేక ముఖం చాటేస్తున్నారు. అందుగురించి ఎక్కడైతే జనాలు ఉంటారో అక్కడికి వెళ్లి వారిని కలవడానికి కార్యక్రమాలు పెట్టుకుంటున్నారు. గుడిలోకి పోతే భక్తులతో, హాస్పిటల్ కి వెళ్తే రోగులతో, స్కూల్లోకి వెళితే విద్యార్థులతో కలిసి మాత్రమే మాకు చాలా ఆదరణ ఉందని చెప్పుకుంటున్నారు. సిరిసిల్ల జిల్లాలో జరిగిన నేరెళ్ల బాధితులను పరామర్శించడానికి అధికారం కోల్పోయిన తర్వాత రావడం సిగ్గుచేటు. సిరిసిల్లలో ఉన్న బీడీ కార్మికులకు కనీసం పెన్షన్ విషయంలో ఇంతవరకు మాట్లాడని కవిత ఈరోజు మాట్లాడానికి వస్తుండడం మనం ఆలోచించాలి. రాష్ట్రంలో మహిళా సాధికారత గురించి కృషి చేస్తా అన్న కవిత రాష్ట్రంలో ఎంతోమంది మహిళలకు అన్యాయం జరిగినప్పుడు పని నెత్తి కూడా మాట్లాడలేదు. ఖమ్మం జిల్లా చింతపల్లి మండలంలో మరియమ్మ లాక్ అప్డేట్ గాని, ఎల్బీనగర్ లో లక్ష్మ అనే మహిళను అప్పటి పోలీసులు విచక్షణారహితంగా కొట్టినప్పుడు మాట్లాడలేదు, గ్రూప్ వన్ అభ్యర్థిని చనిపోయినప్పుడు కనీసం పరామర్శించిన పాపాన పోలేదు, వరంగల్ విద్యార్థిని చనిపోయినప్పుడు కూడా సానుభూతి తెలియజేయలేదు. ఇలాంటి అంశాలు ఎన్నింటినో జాగృతి బాధితుల ఐక్యవేదిక నుండి ప్రతి జిల్లాలో ఎండ కట్టడానికి జాగృతి బాధితులు మరియు వారి కుటుంబాలు కవితను ప్రశ్నించడానికి ఐక్యవేదికగా ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు.



# సర్పంచ్ పద్మా నర్సాగౌడ్ దంపతులకు ఘన సన్మానం..

- మల్లుగారి సేవా కార్యక్రమాలు చూసి బీసీ నాయకుడిగా గర్వపడుతున్న
- బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు

**బలగం టీవీ, గంభీరావుపేట:**

విభిన్న రంగాల్లో రాణిస్తూ, నిరంతరం ప్రజాసేవలో తరిస్తున్న మల్లు గారి కుటుంబం ఈ ప్రాంతానికే గర్వకారణమని బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు కొనియాడారు. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని రికార్డు మెజారిటీతో కైవసం చేసుకున్న మల్లు గారి పద్మా నర్సాగౌడ్ దంపతులను రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షమ సంఘం ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ.. మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేసి పద్మా నర్సాగౌడ్‌ను గెలిపించిన గంభీరావుపేట ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మల్లు గారి నర్సాగౌడ్ కేవలం రాజకీయాల్లోనే కాకుండా ఆధ్యాత్మిక రంగంలో, వృద్ధాశ్రమాల నిర్వహణలో మరియు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అందరి మన్ననలు పొందుతున్నారని కొనియాడారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు, భవిష్యత్తులో తాము మల్లు గారి నర్సాగౌడ్‌తో కలిసి ఒకే వేదికలో పనిచేసే అవకాశం ఉందని తెలిపారు. సన్మాన గ్రహీత మల్లు గారి నర్సాగౌడ్ మాట్లాడుతూ.. ఒక బీసీ బిడ్డగా తనను అభినందించినందుకు పర్ష హన్మాండ్లుకు కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా బీసీల హక్కుల కోసం, వారి ఎదుగుదల కోసం పోరాడుతున్న హన్మాండ్లు వంటి నాయకుల మద్దతు ఉండటం గర్వకారణమని, భవిష్యత్తులో బీసీల సంక్షమం కోసం కలిసి పోరాడుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల బీసీ సంక్షమ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు కంచర్ల రాజు, నాయకులు అక్క పెళ్లి బాలయ్య, దేశెట్టి రాజశేఖర్, యువ నాయకులు నల్ల శ్రీకాంత్, గంభీరావుపేట బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఎలక రాజు, సందీప్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో మాల సంఘాల జేఏసీ నాయకుల అరెస్ట్..

- తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్..
- కాంగ్రెస్ ప్రభుత్వంపై జేఏసీ నేతల ఆగ్రహం



**బలగం టీవీ, హైదరాబాద్**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, మాలల హక్కుల కోసం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసిన మాల సంఘాల జేఏసీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ చట్టం మీద చర్చ జరగాలని, మాలలకు న్యాయమైన వాటా 5 నుండి 7 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, 20 లోపు రెండు రోస్టర్ పాయింట్స్ కేటాయించాలని, ముఖ్యమంత్రి మంత్రివర్గ, ఉప సంఘం, మాల మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు దానికి బాధ్యత వహించాలని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రెస్ మీట్ నిర్వహిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వ పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం. 8 నెలలుగా తొమ్మిది నోటిఫికేషన్లలో మాలులకు నష్టం జరిగిందని, ఇది సామాజిక శాస్త్రీయ వర్గీకరణకు వ్యతిరేకమని, రిజర్వేషన్ల దేశంలో మాలలకు రిజర్వేషన్ లేకుండా చేసినా కాంగ్రెస్ పార్టీ దీని మీద చర్చించాలని మేము డిమాండ్ చేశాం. ఇది ముమ్మాటికి మాల ను అడ్డుకోవడమే. తెలంగాణ రాష్ట్రంలో లక్షల మందికి పైగా ఉన్న మాలలను మాలల హక్కులను గౌరవనీయ పెద్దలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల హక్కుల కోసం పోరాడుతున్న తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులను.. హైదరాబాద్ లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తమ బాధలను వెల్లగెక్కడానికి ప్రెస్ మీట్ ఏర్పాటు చేస్తే వందలాది మంది పోలీసులను బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ముందు మొహరించి అన్యాయంగా అక్రమంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులను మాందాల భాస్కర్, చెరుకు రామచందర్, గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ లతో పాటు మాల సంఘాల జేఏసీ నాయకులను విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ బాధలను చెప్పుకోవడానికి ప్రయత్నిస్తే, వందలాది మంది పోలీసులతో అడ్డుకోవడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు మాందాల భాస్కర్, చెరుకు రామచందర్, బేర బాలకిషన్, మాదాసు రాహుల్ రావు, లకమల్ల మనోజ్ కుమార్ లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అణగారిన. అనగదొక్కబడిన మాలల హక్కుల కోసం ఏ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలంగాణ అసెంబ్లీలో మాలలకు జరుగుతున్న అన్యాయం మీద రాష్ట్ర మంత్రి వివేక్, ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, మాల శాసనసభ్యులు, మాల ప్రజాప్రతినిధులు రెండు రోజులుగా జరగనున్న అసెంబ్లీలో వెంటనే మాలలకు జరుగుతున్న అన్యాయం మీద చర్చకు పట్టు పట్టాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. హక్కుల కోసం పోరాడుతున్న మాల నాయకులను అక్రమంగా అరెస్టు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని మాల లతో పెట్టుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేస్తామని మాలలకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలకు వ్యతిరేకంగా మాల సమాజం సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



# జగ్గారావుపల్లిలో మహిళలకు ఘన సన్మానం..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా సర్దాపూర్ గ్రామ పరిధిలోని జగ్గారావుపల్లి గ్రామంలో మహిళా విద్యా ఉద్యమ పితామహురాలైన సావిత్రిబాయి ఫూలే జయంతిని పురస్కరించుకుని ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించగా, గ్రామంలోని మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ ఎనాయకులు మంగాలి చంద్రమౌళి మాట్లాడుతూ.. సావిత్రిబాయి ఫూలే మహిళల విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు నేటి సమాజానికి మార్గదర్శకమని అన్నారు. మహిళలు విద్య, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే నిజమైన సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించి వారి సేవలను కొనియాడారు. మహిళల హక్కులు, సాధికారత దిశగా సావిత్రిబాయి ఫూలే చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని వక్తలు పిలుపునిచ్చారు. స్వామి కిరణ్, రాచెల్, అమృతమ్మ, రజిత, బాలవ్వ, ఎల్లవ్వ, లక్ష్మ, సొలమన్, శారద, కమల్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి విశేష స్పందన అందించారు.



## ఇంచార్జి కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన ఈ కార్డులు అధికారులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**బలగం టీవీ, తంగళ్ళపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, గ్రామ ప్రథమ పౌరుడు గాధగోనీ సాగర్ గౌడ్, ఉపసర్పంచ్ సందీప్, పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు,కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ..

**బలగం టీవీ, బోయినిపల్లి:**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్ఫూర్తితో, వారి బాటలో సాగుతూ సైకిళ్ల పంపిణీకి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలోని వెంకట్రావుపల్లి, కోరేం, నర్సింగాపూర్ గ్రామాలలో పదవ తరగతి విద్యార్థులకు బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరుశురాం అధ్యక్షతన సైకిల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. టెన్త్ విద్యార్థుల కష్టాలను తొలగించేందుకే సైకిళ్ల పంపిణీ, ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ వరకు వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత కూడా స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుంది.దీనిని ద్రుష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారనే విషయం బండి సంజయ్ కుమార్ దృష్టికి వచ్చింది. వేల రూపాయలు వెచ్చించి సైకిళ్లు కొనే స్తోమత ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లలకు లేదని గ్రహించిన బండి సంజయ్ సి.ఎస్.ఆర్ ఫండ్స్ ను సేకరించి 20 వేల సైకిళ్లను కొనుగోలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ కానుక పేరుతో ప్రతి ఒక విద్యార్థికి సైకిళ్లను ఇవ్వడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. సర్కారు బడుల విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా వారి భవితని తీర్చిదిద్దడమే మా కర్తవ్యమని వ్యక్తం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపల్లి సర్పంచ్ సంధ్య, కొత్తపేట సర్పంచ్ ఇల్లందుల రాజేషం, స్థంభంపల్లి సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, కోరేం సర్పంచ్ మాధవి,ఉప సర్పంచులు, మండల విద్యాధికారి,బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహచారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి , తిరుపతి రెడ్డి,పాలోజు రాజేంద్ర ప్రసాద్, హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, బూత్ అధ్యక్షులు ఇల్లందల బాలయ్య, రాజు, బుర్ర ప్రదీప్, సట్టు వంశీ, నడిగట్టు శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఢ ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు, విద్యార్థులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం..

- **ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.**
- **మొత్తం 129 దరఖాస్తుల రాక.**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు. రెవెన్యూ శాఖకు 54, జిల్లా పంచాయతీ అధికారి 18, గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9, ఉపాధి కల్పన అధికారికి 6, డీఆర్డీఓ 5, జిల్లా సంక్షమ శాఖ 4, ఎండీ సెస్, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల శాఖ 2, మత్స్య శాఖ, భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్టార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.

**వైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలి..**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవనాల నిర్మాణా లకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే



- **జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**
- **గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# విజ్ఞానానికి ఆదర్శం ఫూలే దంపతులు

- **విజ్ఞానానికి పునాదులు గ్రంథాలయాలు..**
- **రంగవల్లి విజ్ఞాన కేంద్రం - వేములవాడ**
- **ఆదర్శ విప్లవ స్త్రీ -సావిత్రి ఫూలే**




**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

జనవరి 3 న సావిత్రిభాయ్ ఫూలే జయంతి సందర్భంగా రంగవల్లి విజ్ఞాన కేంద్రంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైతాళికులను ప్రసవించాల్సిన చారిత్రక కర్తవ్యాన్ని చరిత్ర మాత చేపట్టి పురిటి నొప్పులు భరించి కనిపెంచిన విప్లవ వైతాళికురాలు సావిత్రిపూలే. బహుజన సమాజంతో పాటు, అన్ని వర్గాల స్త్రీలు ఓనమాలు కూడా దిద్దలేని అజ్ఞానం, మూఢ నమ్మకాలు రాజ్యమేలుతున్న అంధకార యుగంలో సావిత్రి ఫూలే 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని నయగావ్ గ్రామంలో జన్మించారు. బాల్యం నుండే సహజాతంగా అబ్బిన పట్టుదల, జిజ్ఞాస వంటి గుణాలు భర్త జ్యోతిరావ్ సాహచర్యంలో మరింతగా వికాసం చెందాయి. మరాఠ ప్రాంతంలో పీష్వాల పాలన అంతమై, ఆంగ్లేయుల ఆధీనంలోకి వచ్చినా కూడా గ్రామాలలో ఆధిపత్య వర్గాల స్వభావం, పాలనా స్వరూపం మారలేదు. 1813 చార్టర్ చట్టము, 1835 మెకాలే విద్యా విధానంతో బ్రిటిష్ ప్రభుత్వం ఐరోపా విజ్ఞానం, శాస్త్రీయ విద్యల వ్యాప్తికి కృషి చేయడం ప్రారంభించింది. ఫలితంగా కింది జాతుల ప్రజల విద్యావకాశాలకు ప్రోత్సహం లభించింది. ఈ అవకాశం అంది పుచ్చుకున్న జ్యోతిరావు తన విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ, స్కాటిష్ బడుల్లో పూర్తి చేశాడు. ఉదాత్త ప్రజాస్వామిక భావాలతో ప్రేరేపితుడైన జ్యోతిరావు సావిత్రి భాయికి సహచరుడిగా లభించడం ఒక మహత్తర ఘట్టం. ఈ జంట భారతదేశ సాంఘిక విద్యా విప్లవానికి తమ శక్తినంతా ధారపోసారు.

పూలె దంపతులు పునేలోని బుధవారపేటలో బాలికా పాఠశాలను 1848 జనవరి 1న ప్రారంభించారు. బాలికల పాఠశాల కావడంతో పని చేసేందుకు మగవారెవరూ ముందుకు రాలేని స్థితిలో తనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పాఠశాలను ధైర్యంగా నిర్వహించింది సావిత్రీ భాయి. "విద్య లేక వివేకము తగ్గింది, వివేకం లేక నీతి తగ్గింది. నీతి లేక పురోగతి తగ్గింది, పురోగతి లేక సంపద తగ్గింది, సంపద లేక శూద్రులు స్త్రీలు వెనుకబడిపోయారు. ఇంత అనర్థము అవిద్య వల్ల జరిగింది" అని ప్రజలను చైతన్యపరుస్తూ, మనువు పెట్టిన ఆంక్షలన్నీ నిజం కాదు, వాటిని ఇప్పుడు పాటించవలసిన అవసరం లేదు, రండి చదువుకోండి అని ప్రచారం చేస్తూ బాలికలను బడికి తీసుకొని వచ్చేవారు. 1846 నుండి 1876 వరకు పూలే జంట యాభైకి పైగా పాఠశాలలను శూద్రులు, అతి శూద్రులు, బాలికల కోసం స్థాపించారు. వీరి కృషి ప్రభుత్వాన్ని, ఇతర సంస్కర్తలను కదిలించి అనేక పాఠశాలల స్థాపనకు దారి తీసింది. సావిత్రిభాయి స్వయంగా స్త్రీలలో చైత న్యాన్ని పెంపొందించేందుకు, మహిళా సేవామండలిని ప్రారంభించింది. వితంతువులు, అత్యాచార భాధితులు, వారి పిల్లలకు ఆశ్రయం కోసం 'బాల హత్య ప్రతిబంధక్'అబశ్రీశ్రీ గృహాన్ని ఏర్పాటు చేసింది. వీటితో పాటు జ్యోతిరావ్ నిర్వహించిన రైతాంగ, కార్మిక హక్కుల పోరాటాలలో, 'సత్య శోధక్ సమాజ్' నిర్వహణలో క్రియాశీల పాత్రను పోషించింది. 1890లో పూలే మరణం తర్వాత దుఃఖాన్ని దిగమింగుకొని అతని సామాజిక చైతన్య ఆశయ సాధన కార్యక్రమాలను కొనసాగించారు. 1896లో మహారాష్ట్రలో కరువు వచ్చినప్పుడు ప్రభుత్వం ద్వారా సహాయ కార్యక్రమాలు జరిగేందుకు కృషి చేసారు. విరామమెరగని సేవల వలన ఆరోగ్యం క్షణించి 1897వ సంవత్సరము మార్చి 10వ తేదిన సావిత్రిభాయి మహాపరినిర్వాణం చెందింది. సావిత్రి ఫూలే జీవితం ఉపాధ్యాయులకు సామాజిక కార్యకర్తలకు ఒక నిరంతర చోదకశక్తి అని పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్యాలయాల్లో ఓటర్ల కోసం 'హెల్ప్ డెస్క్‌లు

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

మున్సిపల్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా ప్రజలకు సహాయం అందించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్యాలయాల్లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల విడుదల చేసిన మున్సిపల్ ఓటర్ జాబితాపై ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు ఉంటే సంబంధిత మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. వార్డుల వారీగా ఇంటి నంబర్ల ప్రాతిపదికన తయారు చేసిన ఓటర్ల జాబితాలను మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డులపై ప్రదర్శించినట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరి ఓటైనా వారి ఇంటి నంబర్‌కు సంబంధం లేకుండా వేరే వార్డులో పడి ఉంటే, వారు వెంటనే ఫిర్యాదు చేయవచ్చు. అభ్యంతరాలను ఈ నెల 09వ తేదీలోపు లిఖితపూర్వకంగా మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్క్ లలో అందజేయాలి. ప్రతి వార్డుకు సంబంధించిన ఓటర్ జాబితా హెల్ప్ డెస్క్ వద్ద అందుబాటులో ఉంటుంది. ప్రజలు తమ వివరాలను సరిచూసుకోవచ్చు. అంతకుముందు, రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుండి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పాల్గొన్నారు. ఓటర్ల జాబితా రూపకల్పన, అభ్యంతరాల స్వీకరణపై రాష్ట్ర అధికారులకు జిల్లా పరిస్థితిని వివరించారు.



## తంగళ్ళపల్లి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఆసాని శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక..

**బలగం టీవీ, తంగళ్ళపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్ష పదవి ఎట్టకేలకు బిఆర్ఎస్ (దీక్ష్మా) పార్టీని వరించింది. తీవ్ర ఉత్కంఠ మధ్య జరిగిన ఈ ఎన్నికలో మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఆసాని శ్రీకాంత్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తంగళ్ళపల్లి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షున్ని ఎన్నుకునే క్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ఉపసర్పంచులు రెండు క్యాంపులు నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఉపసర్పంచుల క్యాంపులో ఆసాని శ్రీకాంత్ రెడ్డికి మద్దతుగా 18 మంది సానుకూలంగా మద్దతు తెలిపారు. జీర్ణించుకోలేని కొందరు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఉపసర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న క్యాంపులో వద్దకు చేరుకొని వాగ్వివాదానికి దిగారు.తంగళ్ళపల్లి మండలంలోని 30 గ్రామాలకు గాను 18 మంది ఉపసర్పంచ్ లు ఆసాని శ్రీకాంత్ రెడ్డి కి మద్దతు తెలిపి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరికొందరు ఉపసర్పంచులు ఈ ఎన్నిక చెల్లదంటూ వాగ్వివాదానికి దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల వారిని అక్కడనుండి పంపించి వేశారు.18 మంది ఉపసర్పంచులు ఏకగ్రీవంగా ఆసాని శ్రీకాంత్ రెడ్డి ని ఎన్నుకున్నట్లు ప్రకటించడంతో తంగళ్ళపల్లి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఆసాని శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొత్త సంతోష్, ఉపాధ్యక్షులుగా జూపల్లి అజయ్ రావు, వేముల శ్రీకాంత్, తాటిపల్లి దివ్య, భీమరి లక్ష్మ, కార్యదర్శి గోట్ల ఎల్లయ్య, జక్కుల రవి, కోశాధికారి ఎస్.కే ఇమామం, ఆర్గనైజర్ పొన్నాల నరసయ్య, కోసిని శ్రీధర్, గోగు అనిల్, గౌరవ అధ్యక్షులు పయ్యావుల బాలయ్య, సలహాదారులు మొగిలి కర్ణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తంగళ్ళపల్లి మండల ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఉపసర్పంచ్ లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సందర్భంగా ఆయన అన్నారు.



## నూతన సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన బి.సీ కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్

**బలగం టీవీ, బోయినిపల్లి:**

బి.సీ. కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో నూతనంగా ఎన్నికయిన సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ చేపూరి వెంకటేష్ మరియు 6వ వార్డు సభ్యులు ఎడపెల్లి నవ్య భూమేష్, 7వ వార్డు సభ్యులు కట్ట జగదీష్ వర్ధన్ లను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని యూత్ తరపున కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిసి కాలనీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎర్ర గిరిధర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్కే. గౌషాత్, జనరల్ సెక్రటరీ ప్రదీప్, క్యాషియర్ వెంకటేష్, యూత్ సభ్యులు సంజీవ్, ఎస్కే. షాదుల్, మనోజ్, ప్రదీప్, సాయి ప్రణయ్, నిఖిల్, సాత్విక్, శశాంక్, ఎస్కే. సాబిర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణ పనులను

# సందర్శించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

- **రోడ్లు, మౌలిక సదుపాయాల పనులను పరిశీలించాలంటూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌కు ఆదేశాలు**
- **భూసేకరణ, నాలా పనులు, రోడ్డు అనుసంధానంపై ఉన్నత స్థాయి సమీక్ష**

**బలగం టీవీ, తంగళ్ళపల్లి:**

గోషామహల్‌లో నిర్మిస్తున్న నూతన ఉస్మానియా జనరల్ హాస్పిటల్ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నిర్మాణ పనుల పురోగతి, రోడ్డు మౌలిక సదుపాయాల పరిస్థితిని క్షత్రస్థాయిలో పరిశీలించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వికాస్ రాజ్‌కు ఆదేశాలు జారీ చేశారు.

ఆదేశాల మేరకు సోమవారం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించి, సంబంధిత అన్ని శాఖల అధికారులతో విస్తృతంగా చర్చలు నిర్వహించారు.

ప్రాజెక్టు పరిధిలో గుర్తించిన 56 నిర్మాణాలను ఫిబ్రవరి చివరి నాటికి పూర్తిగా తొలగించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. దీనివల్ల ఆసుపత్రి నిర్మాణ పనులకు ఎలాంటి అడ్డంకులు లేకుండా కొనసాగుతాయని వెల్లడించారు. ఇంతకు ముందు పోలీస్ శాఖ పరిధిలో ఉండి, అనంతరం వైద్య విద్యా సంచాలకత్వ శాఖ (డీఎంఈ)కి బదిలీ అయిన భూమికి సంబంధించి భూఉపయోగ మార్పు అంశంలో, ఎంఏ అండ్ యూడీ శాఖ నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్ఓసీ) జారీ పెండింగ్‌లో ఉందని అధికారులు వివరించారు.

ప్రాజెక్టు కన్సల్టెంట్లు, 2026 జనవరి 10 నాటికి పూర్తి డ్రాయింగుల షెడ్యూల్‌ను సమర్పిస్తామని, ఆమోదించిన కాలపరిమితి ప్రకారం పనులు కచ్చితంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ అండ్ కాడ్ శాఖ సమర్పించిన ప్రస్తుత నాలా డిజైన్‌ను సమీక్షించిన అనంతరం, రోడ్లు భవనాల శాఖ చీఫ్ ఇంజినీర్ (బిల్డింగ్స్)కు వెంటనే పనులు ప్రారంభించాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశించారు.

రోడ్డు మౌలిక సదుపాయాల విషయంలో ప్రతిపాదిత రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ)కు తక్షణమే డిజైన్ సిద్ధం చేయాలని, ఆసుపత్రి ప్రవేశ రోడ్డులో ట్రాఫిక్‌కు ఆటంకంగా మారిన మ్యాన్‌హోల్‌ను సరిచేయాలని, పరిసర రోడ్ల అభివృద్ధి పనులను జీహెచ్ఎంసీ వేగంగా చేపట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు నిర్ణీత కాలపరిమితిలో పూర్తి అయ్యేలా పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను సమాంతరంగా చేపట్టాలని సంబంధిత శాఖలకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

## సిరిసిల్లలో కాత్యాయని కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతనంగా నెలకొల్పిన కాత్యాయని కంటి ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.ప్రజల మన్ననలు పొందుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని విప్ సూచించారు.





## మైనారిటీ సంక్షమానికి కొత్త పథకాలు, దరఖాస్తుల ఆహ్వానం

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

తెలంగాణ ప్రభుత్వం మైనారిటీల సంక్షమం కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రెండు కొత్త పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారి ఎం.ఎ. భారతి ఒక ప్రకటనలో తెలిపారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అమలు కానున్న ఈ పథకాల ద్వారా అర్హులైన వారికి ఆర్థిక సహాయం అందనుంది.

మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు (ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన్, పార్సీ) స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో ఈ పథకం రూపొందించబడింది. వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధలు మరియు అవివాహిత మహిళలు. సొంత వ్యాపారం ప్రారంభించడానికి ఒకేసారి గ్రాంట్ రూపంలో యూనిట్‌కు సుమారు రూ. 50,000 వరకు ఆర్థిక సహాయం అందజేస్తారు. ముస్లిం కమ్యూనిటీలోని ఫకీర్, దూదేకుల వర్గాల అభ్యున్నతి కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. లబ్ధిదారులకు మోపెడ్‌లు, బైక్‌లు లేదా ఈ-బైక్‌లను పంపిణీ చేస్తారు. ఒక్కో యూనిట్‌కు సుమారు రూ. 1,00,000 వరకు ప్రభుత్వం వెచ్చిస్తుంది. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు ఉదీవీమీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. https://tgobmmsnew.cgg.gov.in జనవరి 05, 2026 (ఉదయం 10:30 గంటల నుండి) జనవరి 10, 2026 (రాత్రి 11:59 గంటల వరకు) గత ఐదు సంవత్సరాలలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అందించిన ఏదేని ఇతర పథకం ద్వారా ప్రయోజనం పొందిన వారు ఈ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులు.




## లెనిన్ నుంచి 'వారెవా వారెవా' సాంగ్

**బలగం టీవీ, హైదరాబాద్**

టాలీవుడ్‌లో హీరోగా నిలదొక్కుకునేందుకు చాలాకాలంగా ప్రయత్నిస్తున్న అక్కినేని అఖిల్ సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు. లాంగ్ గ్యాప్ తర్వాత అఖిల్ నటిస్తున్న తాజా చిత్రం లిలి'లెనిన్'లిలి. మురళీ కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో మిస్టర్ బచ్చన్ ఫేమ్ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా చిత్ర బృందం విడుదల చేసిన 'వారెవా వారెవా' పాటకు మంచి స్పందన లభిస్తోంది. లి"ఇన్నావా ఇన్నావా కన్నెపిల్ల ఏమందో ఇన్నావా.. వారెవా వారెవా"లి అంటూ సాగే ఈ గీతం క్లాస్‌తో పాటు మాస్ టచ్‌ను కలగలిపి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జుబిన్ నాటియాల్, శ్వేత మోహన్ ఆలపించిన ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను మెప్పిస్తుందని చిత్ర విజువల్స్ స్పష్టం చేస్తున్నాయి.

ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న లిలిలెనిన్‌లిలి కోసం అఖిల్ పూర్తిస్థాయిలో మేకోవర్ మార్చుకున్నాడు. ఇప్పటికే విడుదలైన టైటిల్ గ్లింప్స్ గ్రామీణ నేపథ్యంలో కథ సాగనుందని సంకేతాలు ఇచ్చింది. ఈ చిత్రంతో అఖిల్‌కు గట్టి బ్రేక్ వస్తుందా అనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.



## ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు సీఎం రేవంత్‌రెడ్డికి ఆహ్వానం

**బలగం టీవీ, హైదరాబాద్**

హనుమకొండ జిల్లా ప్రఖ్యాత ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారిని ఆలయ నిర్వాహకులు ఆహ్వానించారు. అసెంబ్లీ ఛాంబర్‌లో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు ఆలయ పూజారులు కలిసి ముఖ్యమంత్రికి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఆశీర్వచనం అందించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 13వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.